



# మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక








సంపుటి : 01 సంచిక : 128 28-04-2025 పేజీలు : 8 వెల రూ.3/

Circulated at : Hyderabad Rangareddy Nalgonda MahaboobNagar Medak Khammam Karimnagar Warangal Nizamabad Adilabad




పహల్గాం ఉగ్ర దాడితో దేశ ప్రజల

## రక్తం మరుగుతోంది

- బాధిత కుటుంబాలకు న్యాయం చేసే పూచీ నాది
- ఉగ్రవాదులకు, కుట్రదారులకు అత్యంత కఠిన శిక్ష
- కశ్మీర్‌లో శాంతియుత వాతావరణాన్ని చూసి శత్రువులు తట్టుకోలేకపోతున్నారు.. అందుకే ఇంత కుట్ర: మోదీ
- యుద్ధానికి సిద్ధంగా ఉన్నామంటూ 'ఎక్స్'లో నేవీ పోస్ట్
- అరేబియా సంద్రంలో నౌకా విధ్వంసక క్షిపణి పరీక్షలు



# మనసు కాలుతోంది

- కాంగ్రెస్ పాలన చూస్తుంటే బాధేస్తోంది..
- మంచిగున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారు
- నంబర్-1 నుంచి 14వ స్థానానికి దిగజార్చారు..
- అంతటా కరెంటు కోతలు.. సాగునీరు లేదు
- తెలంగాణ రైతాంగం మళ్లీ దోపిడీకి గురవుతోంది
- అప్పుడూ.. ఇప్పుడూ తెలంగాణకు నం.1 విలన్ కాంగ్రెస్సే
- భూముల అమ్మకం తప్పుకాదు.. అవసరమైతేనే అమ్మాలి
- 11 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ 11రూపాయలైనా ఇచ్చిందా?
- కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను వెంటనే ఆపాలి
- సర్కార్‌ను మేమెందుకు పడగొడ్తం.. ప్రజలే చూసుకుంటరు
- రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం
- ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్



"కాంగ్రెస్సోళ్లు మా అంత సిపాయిలు లేరని చెబితే జనం నమ్మిండ్రు. బోల్తా పడ్డరు. గల్లంతైండ్రు. ఆరు చందమామలు పెడతం. ఏడు సూర్యుళ్లు పెడ్తం అని నమ్మబలికి, ప్రజలను దగాచేసి, మంచిగున్న తెలంగాణను ఆగం చేసిండ్రు. ఓట్లు వేసుకొని ఇలా చేస్తారా?"- కేసీఆర్

వరంగల్/హైదరాబాద్, ఏప్రిల్ 27 తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం పాలిస్తున్న తీరును చూస్తుంటే.. తనకు బాధ కలుగుతోందని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అన్నారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేస్తుంటే తన మనసు కాలుతోందని, దుఃఖం వస్తోందని తెలిపారు. తమ హయాంలో తెలంగాణలో భూముల ధరలు పెంచితే ఇప్పుడు దారుణంగా పడిపోయాయన్నారు. ఎక్కడ చూసినా కరెంటు కోతలే ఉన్నాయని, ప్రజలకు తాగునీరు, పంటలకు సాగునీరు అందడం లేదని, తెలంగాణ రైతాంగం మళ్లీ దోపిడీకి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము గుడిసెలు వేసుకున్న పేదలకు

## సీఎస్‌గా రామకృష్ణారావు

- ఈ ఏడాది ఆగస్టు వరకు పదవీ కాలం..
- అనుభవం, సీనియారిటీకి పెద్దపీట
- 14 రాష్ట్ర బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన ఘనత..



భద్రతకు ఒక నోడల్

## ఏజెన్సీ అవసరం

- ఏవీ రంగనాథ్





కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించండి రేవంత్ ను కోరిన శాంతి చర్చల కమిటీ

## తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనా

- సోనియాకు సాష్టాంగ నమస్కారం మరిచారా?
- కాంట్రాక్టర్లకు బకాయిలు, సర్పంచ్‌లకు బాకీలు కేసీఆర్ హయాంలో పెట్టినవే..
- మేం ఇబ్బంది పెట్టాలనుకుంటే సభ జరిగేదేనా?: మంత్రి పొంగులేటి
- నియంతలా కేసీఆర్ మాటలు: సీతక్క
- సోనియాగాంధీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేయాలి: పొన్నం
- కేసీఆర్‌లో ఇంకా గర్వం పోలేదు: జూపల్లి



## ఢిల్లీపై బెంగళూరు విజయం!



మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక
LOCAL NEWS
సోమవారం 28 ఏప్రిల్ 2025

# మనసు కాలుతోంది

**వరంగల్/హైదరాబాద్, ఏప్రిల్ 27** తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం పాలిస్తున్న తీరును చూస్తుంటే.. తనకు బాధ కలుగుతోందని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అన్నారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేస్తుంటే తన మనసు కాలుతోందని, దుఃఖం వస్తోందని తెలిపారు. తమ హయాంలో తెలంగాణలో భూముల ధరలు పెంచితే ఇప్పుడు దారుణంగా పడిపోయాయన్నారు. ఎక్కడ చూసినా కరెంటు కోతలే ఉన్నాయని, ప్రజలకు తాగునీరు, పంటలకు సాగునీరు అందడం లేదని, తెలంగాణ రైతాంగం మళ్లీ దోపిడీకి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొడుతోందని మండిపడ్డారు. ఏడాదికి రూ.10 నుంచి రూ.15 వేల కోట్ల ఆదాయాన్ని తాము పెంచితే.. రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని, అవివేకంతో నాశనం చేశారని ఆరోపించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని తాము అద్భుతంగా తీర్చిదిద్దితే.. ఒక్క ఏడాదిలోనే పరిస్థితి అంతా తలకిందులైందని వ్యాఖ్యానించారు. 'కేసీఆర్ పక్కకు పోగానే ఇంత ఆగమైతదా?' అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ 11 ఏళ్లలో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మావోయిస్టులను ఏరివేసేందుకంటూ చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను వెంటనే ఆపాలని, ప్రజాస్వామ్యానికి అవకాశమిస్తూ నక్సలైట్లతో చర్చలు జరపాలని అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణకు ఎప్పుడూ నంబర్‌వన్ విలన్ కాంగ్రెస్ పార్టీయేనని, మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని దెబ్బతీసిందని అన్నారు.

శ్రీరామచంద్రుని స్ఫూర్తితో..

"కన్నత ల్లిని, జన్మభూమిని మించిన స్వర్గం ఏదీ లేదన్న శ్రీరామచంద్రుని స్ఫూర్తితో.. దిక్కుతోచని స్థితిలో, ఆత్మహత్యలకు ఆలవాలమై, వలసలకు నిలయమై, వలసవాదుల విషకౌగిలిలో చిక్కి నలిగిపోతున్న తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేయాలని, స్వరాష్ట్రం సాధించాలని నేను ఒక్కడిగా బయలుదేరిన. తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన. 25 ఏళ్ల క్రితం ఈ గులాబీ జెండా ఎగిరింది. ఈ జెండాను ఎందరో అవమానపరిచారు. అవహేళన చేశారు.




అనేక త్యాగాలతో, ఆత్మ బలిదానాలతో ఎగిరిన జెండా... ఉద్యమ తరంగమై ఎగిసిపడింది. ఒకదశలో బరిగీసి.. బిడ్డా నా తెలంగాణను అక్కడ పెట్టు అని నిలబడినం. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ప్రజలు దీవిస్తే పదేళ్ల పాటు ధగధగలాడే తెలంగాణను తయారుచేసినం. 25 ఏండ్ల సుదీర్ఘ చరిత్రతో ఈ వరంగల్ గడ్డమీద రజతోత్సవ సభను జరుపుకొంటున్నాం" అని కేసీఆర్ అన్నారు. 60 ఏండ్ల సమైక్య పాలనలో తెలంగాణ.. వేదనకు, దుఃఖం, హింస, అణవేతకు గురైందని, ఆనాడు కాంగ్రెస్, టీడీపీలో ఉన్న ఇక్కడి నేతలు.. పదవుల కోసం పెదవులు మూసుకున్నారే తప్ప.. ఏనాడూ నోరు తెరిచి మాట్లాడలేదని, గులాబీ జెండా ఎగిరేదాకా సోయిని ప్రదర్శించలేదని ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శాసనసభలో.. తెలంగాణ పదాన్ని నిషేదించారని తెలిపారు. ఆనాడైనా, ఈనాడైనా తెలంగాణకు విలన్ నెంబర్‌వన్ కాంగ్రెస్ పార్టీయేనని కేసీఆర్ అన్నారు. "తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంలో ఉన్నప్పుడు బలవంతంగా ఆంధ్రాలో విలీనం చేసింది కాంగ్రెస్ పార్టీ.. జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం. 1969లో ఉద్యమం వస్తే.. 400 మంది తెలంగాణ బిడ్డల్ని పిట్టల్లా కాల్చి చంపింది ఆనాడు ఉన్న ఇందిరాగాంధీ ప్రభుత్వం. మళ్లీ 2001 నుంచి మనం విజృంభిస్తే మళ్లీ ఇదే కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు ఏడిపించింది. నా నిరాహార దీక్ష, ప్రజల భయంకరమైన పోరాటం కారణంగా రాజకీయ అవసరాల కోసం ఇష్టం లేకపోయినా తెలంగాణ ఇచ్చింది" అని కేసీఆర్ వివరించారు.

# తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలనా

హైదరాబాద్, ఏప్రిల్ 27 : మనసంతా విషాన్ని నింపుకొన్న కేసీఆర్.. కాంగ్రెస్ పార్టీని విలన్‌గా చూపించే ప్రయత్నం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ రాష్ట్రం ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీని విలన్‌గా చూపిస్తున్నారా? అని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి కేసీఆర్ సాష్టాంగ నమస్కారం చేసిన సంగతి మరిచిపోయారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు ఇవ్వట్లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అన్ని అంశాలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమా? అని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఆదివారం సీఎం రేవంత్ నివాసం వద్ద మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, సీతక్కలతో కలిసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు దళితుడిని సీఎం చేయలేకపోయిన కేసీఆర్.. ఇప్పుడు కనీసం ప్రతిపక్ష నేత హోదా అయినా దళితుడికి ఇచ్చి ఉండవచ్చు కదా అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే కాంట్రాక్టర్లు, సర్పంచ్‌లకు ప్రభుత్వ బకాయిలు పేరుకుపోయాయని చెప్పారు.

80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్.. ఆ జ్ఞానాన్ని అసెంబ్లీలో ప్రదర్శిస్తారనుకున్నామని, కానీ రాలేదని ఎద్దేవా చేశారు. "బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని కేసీఆర్ కలలు కంటున్నారు. కేసీఆర్ హయాంలో కాంగ్రెస్ పార్టీ సభలకు రాకుండా ఆటోడ్రైవర్లను, ప్రైవేటు టాక్సీ డ్రైవర్లను ఇబ్బంది పెట్టారు. ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకోనివ్వకుండా చేశారు. మేమూ అలా ఇబ్బంది పెట్టాలనుకుంటే కేసీఆర్ సభ జరిగి ఉండేదే కాదు.." అని పొంగులేటి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడి, ట్యాపింగ్ చేసిన వారిని విదేశాల్లో ఉంచి డ్రామాలాడుతున్న కేసీఆర్‌కు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతికత లేదని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్డును దగ్గరి వాళ్లకు లీజుకు ఇచ్చుకున్నదెవరని.. మద్యం దుకాణాల టెండర్లను ముందే ఎందుకు పిలిచారని ప్రశ్నించారు. ఒక నియంత తన అధికారాన్ని కోల్పోయిన తర్వాత మాట్లాడినట్టుగా కేసీఆర్ ప్రసంగం ఉందని మంత్రి సీతక్క విమర్శించారు. వారి కుటుంబంలో చీలికలు పెరుగుతున్నాయన్న బాధ కేసీఆర్‌లో కనిపించిందని పేర్కొన్నారు. కేసీఆర్ బిడ్డ కవిత ఖరీదైన కార్లలో తిరగొచ్చుగానీ.. పేద మహిళలు ఆర్టీసీ బస్సుల్లో తిరగొద్దా? అని నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలను సొల్లు కబుర్లంటూ అవమానించిన కేసీఆర్‌కు.. మళ్లీ అసెంబ్లీకి వచ్చే అర్హత ఉందా? అని నిలదీశారు. మరి ఆయన కొడుకు,



అల్లుడిని అసెంబ్లీకి ఎందుకు పంపుతున్నారని ప్రశ్నించారు.

మాటలు ఉపసంహరించుకోవాలి: పొన్నం

తెలంగాణ పాలిట విలన్ కాంగ్రెస్ పార్టీ అన్న కేసీఆర్ మాటలను ఉపసంహరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోనియాగాంధీ తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని ఎవరూ ఇవ్వలేరన్న సంగతి కేసీఆర్‌కు తెలుసని చెప్పారు. సోమవారం అన్ని జిల్లా కేంద్రాల్లో సోనియా గాంధీ చిత్రపటాలకు పాలతో అభిషేకం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేసీఆర్ సభకు జనం రాకుంటే.. ఆ నెపం పోలీసులు, ప్రభుత్వంపైకి నెట్టడం ఏమిటని నిలదీశారు. జనం రాకపోవడం వల్లే.. కేసీఆర్ అరగంట సేపు వేదికపైకి రాలేదన్నారు.

కేసీఆర్ ఇంట్లో వేల కోట్లు: జూపల్లి

కేసీఆర్ హయాంలో జరిగిన రుణమాఫీ వడ్డీలకే సరిపోలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. అక్షయపాత్ర లాంటి ఔటర్ రింగ్ రోడ్డును కేసీఆర్ అమ్ముకున్నారని ఆరోపించారు. అధికారం పోయినా కేసీఆర్‌లో గర్వం పోలేదని విమర్శించారు. కేసీఆర్ నిజాయతీపరుడైతే ఆయన పార్టీకి రూ. 1,500 కోట్ల ఫండ్ ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలన్నారు. కేసీఆర్ హయాంలో పనిచేసిన ఇంజనీర్ దగ్గరే రూ.వంద కోట్లపైగా ఆస్తులు దొరికాయని.. కేసీఆర్ ఇల్లును సోదా చేస్తే రూ. వేల కోట్లు దొరుకుతాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభలో కేసీఆర్ ప్రసంగంలో స్వయం డబ్బా, పరనింద తప్ప ఏమీ లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఒక ప్రకటనలో విమర్శించారు. కేసీఆర్ రెచ్చగొడితే రెచ్చిపోడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని పేర్కొన్నారు. కేసీఆర్‌కు సీఎం పదవే

# ఢిల్లీపై బెంగళూరు విజయం!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా నేడు జరిగిన ఉత్కంఠ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గెలుపొందింది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్ తో తలపడిన ఆర్సీబీ%ౕా% ఆఖరి వరకు పోరాడి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కాగా, ఆర్సీబీకి వరుసగా 6/6 అవే గేమ్ విక్టరీలు కావడం విషేషం. ఈ విజయంతో 14 పాయింట్లు సాధించిన బెంగళూరు జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది.
ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేపట్టిన ఢిల్లీ జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానకి 162 పరుగులు నమోదు చేసింది. ఇక 163 పరుగుల స్వల్ప టార్గెట్ తో ఛేజింగ్ కు దిగిన ఆర్సీబీ ఆదిలోనే కీలక వికెట్లు కోల్పోయింది.

## భద్రతకు ఒక నోడల్ ఏజెన్సీ అవసరం : ఏవీ రంగనాథ్

ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యాన్నివ్వాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. ప్రమాదాల నివారణకు విద్యుత్, ఫైర్, ఇండస్ట్రీ ఇలా ఎవరికి వారు కాకుండా.. ఇందుకు ఉద్దేశించిన వ్యవస్థలన్నీ ఒక ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చి పని చేయాల్సినవసరం ఉందన్నారు.
ఎలక్ట్రికల్ సేఫ్టీ ఇన్ బిల్డింగ్స్‌అనే అంశంపై ఈరోజు (శనివారం) హైడ్రా కార్యలయంలో జరిగిన సదస్సులో ఏవీ రంగనాథ్ మాట్లాడారు. విద్యుత్ వినియోగంలో ఉన్న లోపాలవల్లే ఎక్కువ అగ్ని ప్రమాదాలు జరుగుతున్న వేళ.. తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు.. అందరిలో అవగాహన పెంచడం అవసరం ఉందన్నారు.భద్రతకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నారో లేదో పరిశీలించడానికి సంబంధిత విభాగాలకు చెందిన నిపుణుల బృందంతో ఒక నోడల్ ఏజెన్సీని రూపొందించాలని అభిప్రాయపడ్డారు.విద్యుత్ వైరింగ్, ఎర్తింగ్, నాణ్యమైన ఎలక్ట్రిక్ పరికరాలను వినియోగిస్తున్నారా లేదా అనేది తనిఖీ చేయాల్సినవసరం ఉంది. పరిశ్రమలే కాకుండా అపార్టుమెంట్లు, కార్యాలయాలు, నివాసాలలో కూడా భద్రతా ప్రమాణాలు పాటించేలా ఈ నోడల్ ఏజెన్సీ చూడాలన్నారు.దుర్ఘటన జరిగిన తర్వాత పోస్టుమార్టం చేసేలా కాకుండా.. అందుకు ఆస్కారం లేని విధంగా చర్యలు తీసుకోవాలని.. అందుకే ఈ సదస్సు పెట్టామన్నారు. హైడ్రాకు చెందిన డిజాస్టర్ రెస్పాన్స్

# పహల్గాం ఉగ్ర దాడితో దేశ ప్రజల రక్తం మరుగుతోంది



న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 పహల్గాం ఉగ్రదాడి చిత్రాలు చూసి దేశంలోని ప్రతి పౌరుడి రక్తం మరుగుతోందన్న విషయం తనకు అర్థమవుతోందని.. బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. వారికి న్యాయం చేసే పూచీ తనదని.. పర్యాటకులపై దాడికి పాల్పడ్డవారికి, దాడి వెనుక సూత్రధారులకు అత్యంత కఠిన శిక్ష విధిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించి విచారాన్ని వ్యక్తం చేసిన ప్రధాని.. దేశ ప్రజలందరి హృదయాలనూ ఉగ్రదాడి తీవ్రంగా బాధించిందని చెప్పారు. ఈ దాడిలో తమవారిని కోల్పోయిన బాధితుల ఆవేదనను.. రాష్ట్రాలకు, భాషలకు అతీతంగా దేశంలోని ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నారని, ఈ క్రూర దాడిని ముక్తకంఠంతో నిరసిస్తున్నారని వ్యాఖ్యానించారు. "జమ్ముకశ్మీర్‌లో మళ్లీ శాంతియుత వాతావరణం నెలకొంటోంది. పాఠశాలలు, కళాశాలలు తెరుచుకుంటున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయి. ప్రజాస్వామ్యం బలోపేతమై, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ప్రజల ఆదాయం పెరుగుతోంది. యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నాయి. దేశ శత్రువులు, కశ్మీర్ శత్రువులకు ఇదంతా నచ్చట్లేదు. వారి దీన్ని చూసి ఓర్వలేకపోతున్నారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉండే సూత్రధారులు కశ్మీర్ మరోసారి నాశనం కావాలనుకుంటున్నారు. అందుకే ఇంత పెద్ద కుట్రకు తెగబడ్డారు." అని ప్రధాని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించేవారి పిరికితనానికి ఈ దాడి నిదర్శనమని వ్యాఖ్యానించారు.
"ఉగ్రవాదంపై మనం జరుపుతున్న పోరులో.. దేశ ప్రజల ఐకమత్యం, 140 కోట్ల మంది భారతీయుల సంఘీభావమే మనకున్న అతి పెద్ద బలం, ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరాటానికి ఈ ఐక్యతే ఆధారం" అని మోదీ పేర్కొన్నారు. ఈ సమయంలో ఒక దేశంగా మనందరం బలమైన సంకల్పశక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ ఉగ్రదాడి తర్వాత.. దేశప్రజలందరూ ముక్తకంఠంతో మాట్లాడడాన్ని ప్రపంచమంతా ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు. వివిధ దేశాల నేతలు తనకు ఫోన్ చేసి మాట్లాడారని, లేఖలు రాశారని, సందేశాలు పంపారని.. అందరూ ఈ నీచమైన దాడాని తీవ్రంగా ఖండించారని, బాధితుల కుటుంబాలకు సానుభూతి తెలిపారని మోదీ వెల్లడించారు.

# సీఎస్‌గా రామకృష్ణారావు

హైదరాబాద్, ఏప్రిల్ 27 ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.రామకృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది ఆగస్టు వరకు 4 నెలల పాటు ఆయన సీఎస్ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్నారు. 1989 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శాంతికుమారికి ఈ నెల 7 నాటికే 60 ఏళ్లు పూర్తయ్యాయి. అఖిల భారత సర్వీసు అధికారుల పదవీ విరమణ వయసు 60 ఏళ్లు. అయితే రాజ్యాంగబద్ధమైన పదవులు మినహా అఖిల భారత సర్వీసులు, ఇతర ఉద్యోగుల జన్మదినాలు నెల మధ్యలో ఉంటే.. నెలాఖరున రిటైర్ అవుతుంటారు. ఈ క్రమంలో శాంతికుమారి కూడా ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజు రామకృష్ణారావు సీఎసగా బాధ్యతలు స్వీకరిస్తారు. శాంతికుమారి బీఆర్ఎస్ హయాంలో సీఎసగా నియమితులయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీఎసగా ఆమెనే కొనసాగించారు. 1991 బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావు ప్రస్తుతం ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 1990 బ్యాచ్‌లో శశాంక్ గోయల్, 1991 బ్యాచ్‌లో రామకృష్ణారావు, జయశ్‌రంజన్, సంజాయ్ జాజు ఉన్నారు. రాష్ట్ర కేడర్‌లో శశాంక్ గోయల్ సీనియర్ అయినప్పటికీ ఆయన్ను మొదటి నుంచీ అప్రాధాన్య పోస్టుల్లోనే కొనసాగిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ప్రాధాన్యం లేని పోస్టులే ఇస్తూ వచ్చాయి. సంజాయ్ జాబు కేంద్ర సర్వీసుల్లో కొనసాగుతుండగా, జయశ్ రంజన్, రామకృష్ణారావుల్లో ఒకర్ని సీఎసగా చేయాలని సర్కారు భావించింది. అయితే మొదటి నుంచీ రామకృష్ణారావు వైపే సర్కారు మొగ్గుచూపుతోంది. కేంద్రం నుంచి రాష్ట్రానికి సంబంధించిన నిధులు రాబట్టడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు.

గురుకులంలో చదివి.. రాష్ట్ర సీఎసగా..

రామకృష్ణారావు 1965 ఆగస్టు 30న ఉమ్మడి ఏపీలోని అనంతపురంలో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి వరంగల్‌లో రైల్వే శాఖలో పనిచేశారు. అనంతపురం జిల్లాలోని కొడిగెన్‌హళ్లి గురుకుల పాఠశాలలో 1980లో పదో తరగతి పూర్తి చేసిన రామకృష్ణారావు.. కాన్పూర్ ఐఐటీలో ఇంజనీరింగ్ చేశారు. ఢిల్లీ ఐఐటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదిలాబాద్, గుంటూరు జిల్లాల కలెక్టర్‌గా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఉద్యోగుల విభజనలో కీలక పాత్ర పోషించారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు. బీఆర్ఎస్ హయాంలో 2016 ఫిబ్రవరి 2న ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే పదవిలో కొనసాగుతున్నారు. ఆర్థిక శాఖను కూడా ఆయన వద్దనే ఉంచుతూ సర్కారు మరో జీవో జారీ చేసింది. మొత్తం 14 రాష్ట్ర బడ్జెట్‌లను (ఓటాన్ అకౌంట్‌తో కలిపి) ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కింది. కాగా, రాష్ట్ర ప్రభుత్వం రామకృష్ణారావును సీఎసగా నియమించనుందని

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ
## భారీగా తరలి వెళ్తున్న కార్యకర్తలు

బెల్లంపల్లి, ఏప్రిల్ 27 ప్రజావాణి




వరంగల్లో జరగబోతున్న పార్టీ 25 సంవత్సరాల రథోత్సవ భారీ బహిరంగ సభ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సూచన మేరకు బెల్లంపల్లి మున్సిపాలిటీలోని,33 వార్డులలో బీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. బెల్లంపల్లి, ప్రధాన కార్యదర్శి రేవల్లి విజయ్ అధ్యక్షతన వార్డులో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఏర్పడిన పార్టీ 25సం:రాలు పూర్తి చేసుకుంటున్నా సందర్భంగా 10ఏళ్ల పార్టీ పరిపాలనలో రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు కెసిఆర్ ముఖ్య మంత్రిగా అమలు చేశారన్నారు. కాంగ్రెస్ తో విసిగిపోయిన ప్రజలు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేవెల్లి విజయ్ కుమార్, గుమ్మడి కృష్ణ రాజు, షేక్ మునీర్, గోమాస సాయి క్రాంతి, నామసాని మనీ తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఎమ్ లో చోరీ పాల్పడిన దుండగులు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(మన ప్రజావాణి) :



సౌత్ ఇండియా బ్యాంకు ఏటిఎమ్ లో చోరీ జరిగిన సంఘటన శంషాబాద్ ఆర్జీఐ ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో నీ చోటు చేసుకుంది. సిఐ బాలరాజ్ తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ జాతీయ రహదారిపై పక్కన సౌత్ ఇండియన్ బ్యాంక్ ఏటీఎం లో చోరికి యత్నించిన దుండగులు.

ఆదివారం ఉదయం 5గంటల సమయంలో సౌత్ ఇండియన్ ఎటిఎం లోకి చొరబడ్డ నిందితుడు ముందుగా ఏటీఎం లోపల గల సీసీ కెమెరాల వైర్లను కట్ చేసి లోపలికి వెళ్ళి మిషన్ కి సంబంధించిన అలారం వైర్ నీ నిందితుడు కట్ చేశారు. వెంటనే ఏటీఎం మిషన్ ను ధ్వంసం చేయడానికి ప్రయత్నించి ఎంతకి మిషన్ ఓపెన్ కాకపోవడంతో ఏటీఎం మిషన్ స్వల్పంగా డ్యామేజ్ చేసి నిందితుడు పారిపోయిన్నాడు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న శంషాబాద్ పోలీస్ స్టేషన్ సిఐ బాల్ రాజ్ క్లూస్ టీం ను రప్పించి ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు. ఉదయం ఐదు గంటల నుండి ఏటీఎం చుట్టుపక్కల ప్రాంతాల సీసీ కెమెరాలు నిందితుడి దృశ్యాలను పరిశీలిస్తున్న పోలీసులు. ఏటీఎంలో ఎలాంటి డబ్బు పోలేదని పోలీసులు తెలిపారు. ఈ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.

## ఉగ్రవాదుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

రాజేంద్ర నగర్, ఏప్రిల్ 27 (మనప్రజావాణి) :



కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య లు తీసుకోవాలని కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు జుర్కి రమేష్ పటేల్ అన్నారు. శంషాబాద్ మండలం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్నదే భారత్ నినాదమని ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయం లో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్ పహాల్ గావ్ ఘటనలో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన వారికి కుట్ర చేసిన వారికీ బయటకు లాగి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అయన కోరారు. పహాల్గం ఉగ్రదాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులను
## సన్మానించిన ఆర్టిసి కార్మికులు



బెల్లంపల్లి, ఏప్రిల్ 27 ప్రజావాణి


ఆర్ టి సి ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్ ను ట్రాన్స్ఫర్ చేయించి, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కృషి చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి లను ఆర్ టి సి కార్మికులు ఈ రోజు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ రోజు ఆసిఫాబాద్ లో కార్మికులు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులు పని భారం, ఇతర సమస్యలతో బాధ పడుతున్నారని అన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు దివాకర్, రాగులయ్య, అనంతరావు, బిజెపి నాయకులు కృష్ణ దేవరాయలు, భరత్ కుమార్, మహీధర గౌడ్, మల్లేష్, పుట్ట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులంత కలిసి కట్టుగా పోరాటం చేయాలి

## పార్లమెంటు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

రాజేంద్ర నగర్, ఏప్రిల్ 27 (మనప్రజావాణి) :

భారతీయలంత కలిసి కట్టుగా పోరాటం చేయాలని పార్లమెంటు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజక వర్గంలో ని శివరామ్ పల్లి ప్రజా భవన్ లో డివిజన్ ప్రెసిడెంట్ బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించిన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ డాక్టర్ లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, రాజేంద్ర నగర్ నియోజక వర్గం ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మన్ కి బాత్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ పహల్గాం ఉగ్ర దాడి తరువాత ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోందని " మాన్ కీ బాత్" కార్యక్రమంలో ప్రధాని మోడీ అన్నారు. ఈ ఘటన పై దేశమంతా ఎంతో బాధపడుతోంది ఉగ్రవాదం పై పోరులో 140 కోట్ల మంది భారతీయులే మన బలం అంత కలిసి కట్టుగా పోరాడుదాం అన్నారు. ప్రపంచం మొత్తం మన వైపే ఉందని, దాడి వెనక ఉన్న వారికి కట్టిన శిక్ష తప్పదన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీ ధర్, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,



ప్రభాకర్, కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బొక్కబాల్ రెడ్డి, %ూ%. విజయ్ కుమార్,కాడేంసుధాకర్, జోగిరవి, రాచూరి రాజశేఖర్, సోల్కర్ రెడ్డి, జగన్, సత్యనారాయణ, . బాబురావు, అడికె జనార్ధన్, సులిగె వెంకటేష్, కిరణ్ చారి,నాగేష్ యాదవ్, హరి కిషన్ జి, రవి కాంత్ రెడ్డి, విటల్, బండారి బాలకృష్ణ, బిక్షపతి యాదవ్,సందీప్ ముదిరాజ్, కోరని క్రాంతి, రాహుల్ రెడ్డి, రావుల భాస్కర్, మురలీధర్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి కోవాకుల బాబు, రాకేష్ గౌడ్, పద్మావతి, ఉమా అల్లాల,అనురాధ ఎడ్లకాడి రవి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించాలి..





ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి.
కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు తరలించాలి.
కొనుగోలు కేంద్రాల సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 27 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు పోచంపల్లి మండలంలోని భూదాన్ పోచంపల్లి జూలూరు పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆదివారం రోజు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం తగదని , నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ధాన్యం కొనుగోళ్ల జాప్యానికి సంబంధిత బీబీనగర్ , జూలూరు పిఎసిఎస్ సీఈవో అధికారులకు షోకాస్ నోటీసు జారీ చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రవాణా చేపట్టి మిల్లులకు తరలించాలన్నారు. ఇకనైనా ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతులకు నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేయాలని , త్రాగునీరు వసతి కల్పించాలని , వడదెబ్బ తగలకుండా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచు కోవాలన్నారు. అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని రైతులు తమ ధాన్యాన్ని భద్రపరుచుకునేందుకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచు కోవాలన్నారు. రైతులు ధాన్యంను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన నాటినుండి తేమశాతం వచ్చేవరకు ప్రతిరోజు తేమశాతం పరిశీలిస్తూ రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో

కలెక్టర్ వెంట సివిల్ సప్లై అధికారులు ఏఎస్ఓ రోజా రాణి , ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి...

## ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలి.
## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 27 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిని స్వయంగా పరిశీలించేందుకు కలెక్టర్ పోచంపల్లి మండలంలోని వంకమామిడి గ్రామంలో ఆదివారం రోజు పర్యటించి లబ్ధి దారులతో మాట్లాడారు. వారం రోజుల్లో 40 ఇండ్లు బేస్మెట్ వరకు పూర్తవుతున్నందున కలెక్టర్ అధికారులను అభినందించారు.

ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు రాములు స్పందిస్తూ తనకు బేస్మెంట్ కట్టగానే లక్ష రూపాయలు తన ఖాతాలో జమ చేసినందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లు నిర్మాణం పూర్తి కాగానే శాసనసభ్యులను, మిమ్మల్ని గృహప్రవేశానికి పిలుస్తానని తప్పనిసరిగా రావాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశాడు. ఈ సందర్భంగా ఇల్లు మొదలు పెట్టని 27 మంది లబ్ధిదారులతో మాట్లాడుతూ...లబ్ధిదారులందరూ కమిటీ వేసుకోవాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమయ్యే సామాగ్రిని ఉమ్మడిగా కొనుగోలు



చేస్తే ఆర్థిక భారం తగ్గుతుందని కలెక్టర్ సూచించారు అదేవిధంగా మహిళలు తమ సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు పొంది త్వరిత గతిన మొదలు పెట్టాలని మహిళలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి తాసిల్దార్ ఎంపీడీవో తదితర అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కుమార్ నాయక్ కు దక్కిన కందుకూరు విశిష్ట పురస్కారం..

**సిక్కోలు జానపద సాహిత్య కళాకారునికి దక్కిన అరుదైన సత్కారం..**

**పురస్కార గ్రహీత కుమార్ నాయక్ ఘనంగా సన్మానించిన కళాకారులు**

పలాస, ప్రజావాణి ప్రతినిధి

రంగస్థలం సినిమా సాహిత్య కళాకారుడైన డాక్టర్ కుమార్ నాయక్ అరుదైన పురస్కారం దక్కింది.సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ముఖ్య సలహాదారులు కుమార్ నాయక్ సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ముఖ్య సలహాదారులు కుమార్ నాయక్ మాష్టారుకి కందుకూరి విశిష్ట పురస్కారం 2025 లభించిన శుభసందర్భంగా సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ఆద్వర్యంలో కాశీబుగ్గలో ఆదివారం శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానం చేశారు. సన్మాన గ్రహీత కుమార్ నాయక్ మాట్లాడుతూ సజీవంగా కళలు



ఉండాలంటే మనమంతా ఆదరించవలసిన అవసరం ఉందని చెప్పారు. ప్రాచీన కళలకు భవిత్తు అంధకారం ఉంటుందని, దాన్ని తిరిగి పొందాలంటే మనమంతా పూర్వ వైభోగం తీసుకురావాలంటే తప్పనిసరిగా ఆదరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక అద్యక్షులు రాపాక ధనరాజు,ఉపాధ్యక్షులు దున్న రామారావు,ప్రచార కార్యదర్శి కుత్తుం వినోద్,పుక్కాళ్ల రాజేంద్ర,తెప్పల అప్పారావు పాల్గొన్నారు.

# పలాస ఉద్దానంలో

# అక్రమ వడ్డీ బిజినెస్...

**డైలీ, వీక్లీ మంతలీల పేరుతో ఫైనాన్స్ వ్యాపారం...**
**చిన్న, మధ్య వర్గాలే టార్గెట్..**
**అనుమతులు లేక పోయిన లక్షల్లో అక్రమ వడ్డీ వ్యాపారం..**
**బ్లాక్ ను వైట్ గా చేలా మాణీ?..**

పలాస, ప్రజావాణి ప్రతినిధి

ఎక్కడ వ్యాపారము చేయాలన్న ప్రభుత్వ నిబంధనలు పాటించాలసి ఉంధి.. అయితే రోజు లక్షల్లో ప్రారంభమైన అక్రమ వడ్డీ బిజీ నెస్ పలాస ఉద్దాన ప్రాంతాల్లో కోట్లకు చేరు కుందని పలువురు అభిప్రాయం. అమాయకుల అవసరాలను ఆశరాగ చేసుకుని ఈ రోజు వారి, వీక్ లీ అలాగే నెల వారీ అక్రమ వడ్డీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుందన్న విమర్శలున్నాయి.. ఈ వ్యాపారానికి సర్కార్ పర్మిషన్ ఉండాలిసి ఉన్న అలాంటి అనుమతులు లేకుండా ఇక్కడ ఫైనాన్స్ బిజినెస్ రన్ చేస్తున్నా రని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఐదు వేలు ఇచ్చి ఆరు వేలు రూపాయలు అలాగే వడ్డీ కు చక్ర వడ్డీ వాసులు చేస్తూ నిలువనా మోసం చేస్తున్నరని బాధితులు ఉస్సురు మంటున్నారు. కొందరు దీనినే వృత్తిగా చేసుకుని అప్పులు ఇస్తూ దందా నిర్వహిస్తున్నారు. చట్ట పరిధిలో ఇది నేరమైనా యథేచ్ఛగా కొందరు ఈ దందా నిర్వహిస్తున్నారన్న విమర్శలు న్నాయి.అవసరాలకు డబ్బు తీసుకున్న వారు కూడా దందా గురించి బయట వ్యక్తులకు చెప్పకపోవడం, తప్పనిసరి పరిస్థితుల్లో రోజుకు రూ.10 వడ్డీ కూడా చెల్లిస్తున్నారు. అధిక వడ్డీ వసూలు అనేది నేరం. అధిక వడ్డీ పలు సందర్భాల్లో ప్రాణాల మీద కూడా తెస్తుంది.

రూ. 10 వేల నుంచి రూ.5లక్షల వరకు కూడా వడ్డీ వ్యాపారులు అప్పులు ఇస్తూ దందా నిర్వహిస్తున్నారు. ఒక్కో సారి ఇచ్చిన మొత్తాన్ని మూడు నెలల లోపు గానీ లేదా 100 రోజుల్లో గాని చెల్లించే విధంగా సీడీ ఫైనాన్స్ నిర్వహిస్తున్నారు.

వడ్డీకి డబ్బులు తీసుకునే సమయంలో ఉంటున్న సంబంధాలు ఆ తర్వాత కొనసాగడం లేదు. వడ్డీ తీసుకునే సమయంలో వారిద్దరి మధ్య ఉన్న స్నేహ సంబంధం పరిచయం ఆ తర్వాత కొనసాగడం లేదు. వడ్డీ కట్టలేక అప్పు తీసుకున్న




తిరిగి ఇవ్వలేక ఆర్థిక అవస్థలుపడుతున్నారు...


**బ్లాక్ మనీను వైట్ సొమ్ముగా చేలా మణీ..**

ఇక్కడ కొందరు పెద్ద వర్తకులు డైలీ మంత్లీ వీక్లీ ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ నల్ల సొమ్మును తెల్లదనంగా మార్చుకునేందుకు ఈ వ్యాపారాన్ని అడ్డుపెట్టుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి.. ఇటీవల కేంద్రప్రభుత్వం విడుదల చేసిన 500 రూపాయల నోట్లు నకిలీలపై అప్రమత్తం చేసేందుకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచనలు పంపించారు. అయితే 500 నోట్లు నకిలీవా అసలైన వా తెలుసుకునేందుకు బ్యాంకు ఉద్యోగులకి అంత పట్టడం లేదని తెలుస్తోంది. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనూ మధ్యతరగతి వర్గాలు ఏది అసలు ఏది నకిలీ 500 నోట్లను కనిపెట్టలేకపోతున్నారని వ్యక్తం చేస్తున్నారు. అలాంటి నోట్లు కూడా ఇలాంటి బిజినెస్ కు




ఉపయోగిస్తున్నారు అన్న అనుమానాలు వ్యక్తం అవుతుంది.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిఘా పెట్టి ఈ అక్రమ బిజినెస్ సక్రమమైన కాదా అనే విషయాన్ని వెలుగులోకి తేవాలని కోరుతున్నారు.



మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక
LOCAL NEWS
సోమవారం 28 ఏప్రిల్ 2025

# పిట్ట కూడా ఈ చెట్లపై వాలదు..

**ఆ పక్షులకు తెలుసులును**
**ఆ చెట్టు విషపూరితమైనదని.**
**ఆక్సిజన్ తీసుకొని**
**కార్బన్డయాక్సైడ్ విడుదల చేస్తుంది..**
**అందమైన రంగుతో అనారోగ్యాలు కారణం**
**అవుతున్న కార్పస్ చెట్టు.**
**విష తుల్యమైన చెట్లను తెలంగాణలో**
**నిషేధించారు..**
**పర్యావరణానికి పెను ముప్పు కార్పస్ చెట్లు..**







విషపూరిత కోనో కార్పస్

పలాస, ప్రజావాణి ప్రతినిధి

పచ్చని చెట్లు ప్రగతికి సోపానాలు.. అంటారు.. అందుకే ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపడుతుంటాయి. పచ్చని చెట్లతో గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి ఆహ్లాదకర వాతావరణం ఏర్పడు తుంది. కానీ, అన్ని రకాల చెట్లు మనకు మేలు చేస్తాయని అనుకోకూడదు అంటున్నా పలువురు అభిప్రాయం తెలిపారు..పర్యావరణానికి హాని చేకూర్చే చెట్లూ ఉంటాయి. అటువంటి ప్రమాదకరమైన మొక్కల్లో కోనోకార్పస్ ఒకటి. మాంగ్రూవ్ మొక్కలుగా పిలిచే వీటిని అవగాహన లేక రోడ్ల పక్కన, డివైడర్ల మధ్యలో విరివిగా నాటుతున్నారని. పర్యావరణవేత్తలు వెల్లడిస్తున్నారు.. పచ్చదనం, అందం కోసం పెంచే వీటివల్ల నష్టమే ఎక్కువని నిపుణులు చెపుతున్నారు.

హాని చేసే కోనో కార్పస్ మొక్కలు..చర్మ, శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం పర్యావరణ సమతుల్యతకు విఘాతం పక్షులు వాలని ప్రాణాంతక చెట్టు..విషపూరితమైన చెట్టు కోసం తెలియక అంతకుముందు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం అన్ని కార్యాలయం ముందు ఆ చెట్లను పెంచడం జరిగింది. తర్వాత శాస్త్రవేత్తలు పరిశోధన చేసిన తర్వాత ఆ చెట్లు ప్రమాదకరమని వెల్లడి చేశారు. అసలు విషయం తెలియక

రహదారుల పక్కన, పార్కుల్లో విరివిగా నాటిన మున్సిపాల్టీల్లోనే. ఈ చెట్లను పెంచే కార్యక్రమం చేశారు.

తర్వాత శాస్త్రవేత్తలు వివరాలు చెప్పిన తర్వాత ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో అలాంటి విషపూరితమైన చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టినట్టు అధికార వర్గాలు వెల్లడించారు.

కోనోకార్పస్ చెట్లనుతొలగించ కపోతే ప్రమాదము పొంచి. ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. దీంతో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్లో కూడా తొలగించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలుస్తోంది. ఈమేరకు కాకినాడలో 4602 చెట్లున్నట్లు గుర్తించి అలాంటి చెట్లు తొలగించే కార్యక్రమం చేపట్టిన తెలిసింది.పచ్చని చెట్లు ప్రగతికి సోపానాలు.. అంటారు.. అందుకే ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపడుతుంటాయి. పచ్చని చెట్లతో గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి ఆహ్లాదకర వాతావరణం ఏర్పడు తుంది. కానీ, అన్ని రకాల చెట్లు మనకు మేలు చేస్తాయని అనుకోకూ డదు. పర్యావరణానికి హాని చేకూర్చే చెట్లూ ఉంటాయి. అటువంటి ప్రమాదకరమైన మొక్కల్లో కోనోకార్పస్ ఒకటి. మాంగ్రూవ్ మొక్కలుగా పిలిచే వీటి గాలిని పిలిస్తే శ్వాసకోశ వ్యాధులతో పాటు పలు అనారోగ్య ఇబ్బందులు ఉన్నాయన్న శాస్త్రవేత్తల పరిశోధన ప్రకారం ఈ చెట్లను తొలగించే కార్యక్రమం తీసుకున్నట్లు పర్యావరణ వెతలు ద్వారా తెలిసింది.. ఈ చెట్లు అందమైన రూపం ఆకర్షణమైన ఆకలితో ఉండడం వల్ల ఈ చెట్లకు ప్రత్యేక స్థానం లభించింది. అయితే ఈ చెట్టుపై పిట్టకూడదన్న విషయం ఎవరికీ తెలియదు.. ఆ పక్షులకు ఆ చెట్టు వల్ల ఆనివందని తెలుసుకొని ఆ చెట్టుపై వాడలేదని పరిశోధకులు తెలియజేశారు.

ఈ చెట్టు ప్రమాదంపై పలు సంఘాలు అవగాహన కార్యక్రమాలు చేయాలని పలువురు సూచిస్తున్నారు.

## కాశీ గుండదేవాలయాన్ని పరీక్షించుకుందాం.. మరింత అభివృద్ధి చేద్దాం..



కమిషనర్ నడిపేన రామారావు
పలాస, ప్రజావాణి ప్రతినిధి

ఎంతో పవిత్రమైన కాశీ గుండాన్ని పరీక్షించుకుందాంని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. ఆదివారం 10వ వార్డులో పర్యటించారు. పురాణ కాలం నుంచీ కూడా ఎంతో ఘనమైన చరిత్రను పొంది ఉన్న కాశీబుగ్గ 10వ, వార్డులో కాశీగుండం శ్రీశ్రీశ్రీ కాశీవిశ్వేశ్వర టెంపుల్, కాశీ బుగ్గ కోనేరు, ప్లాట్ఫార్మ్, లోపల-బయట, పరిసర ప్రాంతం లో గల పారిశుధ్య స్థితిగతులను ఆశాంతం క్షేత్రస్థాయిలో కలియ తిరుగుతూ పరిశీలించి, అభివృద్ధి ప్రణాళికలను రచించేందుకు, కాశీగుండం చరిత్రను ఆరా తీశారు . ప్రత్యేక పారిశుధ్య పనులలో భాగంగా కాలువల డీసిల్టేషన్ పనులలో భాగంగా కాలువలలో పేరుకుపోయిన సిల్టును రిమూవ్ చేయించడానికి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ( డీజిల్ స్టేషన్ ఆఫ్ డ్రైన్స్) లో భాగంగా కాశిబుగ్గ రైల్వే గేట్ డౌన్ మేజర్ డ్రైన్ చివరి భాగమున సిల్ట్ ను కమిషనర్ పర్యవేక్షణలో తొలగించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉదయ్ కుమార్, వెంకటేష్, శానిటరీ సూపర్వైజర్లు సోమేశ్వరరావు, మోహన్ పాల్గొన్నారు.

## ఖమ్మం మూడవ టౌన్ లో పచ్చడి మామిడికాయల పంపిణీ

ఖమ్మం బ్యూరో మన ప్రజావాణి

ఖమ్మం మూడవ పట్టణం పంపింగ్ వెల్ రోడ్డు 30వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్వపల్లి శివ కుమార్ -స్వాతి దంపతుల ఆధ్వర్యంలో ఉచితంగా పచ్చడి మామిడి కాయలను 950 కుటుంబాలకు ఆదివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల శ్రీను దారావత్ శివ కమల వేణు పిల్లలమరి సతీష్ , మహిళా యూత్ సభ్యులు స్పందన కొత్త జ్యోతి మమత యామిని శిరీష ఉష స్వప్న తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల పథకంలో....

# నిబంధనలకు తూట్లు

**అర్హుల జాబితాలో**
**కానరాని నిరుపేద**
**కుటుంబాలు**
**ఇందిరమ్మ యాప్ ఇష్టాను**
**రీతిలో డేటా ఎంట్రీ**
**డేటా అప్లోడ్ చేసిన**
**పంచాయతీ కార్యదర్శి**
**గోళ్ళపాడులో ఘటన..?**
**అర్హత కోల్పోయిన**
**నిరుపేదలు...**
**జోరందుకున్న పైరవీలు..**
**పాత కొత్త తరం నేతల మధ్య**
**పైరవీల కుస్తీ లు**






ఖమ్మం బ్యూరో మన ప్రజావాణి

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ప్రభుత్వం మొదటగా ప్రకటించిన "పథకం అర్హుల జాబితా" లో నిజమైన లబ్ధిదారుల పేర్లు తొలగి, అనర్హుల జాబితా లో చేస్తున్నట్టు విశ్వాసనియ సమాచారం. ప్రభుత్వం ప్రకటించిన నియమ నిబంధన ప్రకారం ఎలాంటి అర్హతలు లేకపోయినా, అనర్హుత వ్యక్తులను మొదటి జాబితాలో ఎంపిక చేయుటకు గ్రామ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

గతం లో 2007,2008,2009,2010 సంవత్సరాలలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల లో కూడా పెద్ద ఎత్తున అవకతవతో జరిగినట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు పొందాలంటే నిరుపేదలై ఉండాలి. ఎలాగైనా గూడు నిర్మించలనే ఉద్దేశంతో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు పంచాయతీ కార్యదర్శి తప్పిదలతో అర్హుల జాబితాలో అనర్హుల పేర్లు కనిపిస్తున్నట్లు గ్రామ ప్రజలనుంచి బలమైన ఆరోపణ వినిపిస్తున్నాయి. కొందరు వ్యక్తులకు సొంత ఇల్లు ఉన్నా గాని, పంచాయతీ కార్యదర్శి ఎలాంటి సర్వే చేయకుండానే ఇష్టాన్ని రీతిలో సొంత ఇంటి కలిగిన యాజమానిని వేరొక వ్యక్తి ఇంటి రేకుల షెడ్లు వద్దకు పిలిచి, ఫోటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేసినట్టు నిరుపేద లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు పొందాలంటే.. కుటుంబ సభ్యులలో ఒకరైన ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు అనే నిబంధనలతో పాటుగా, వ్యవసాయ భూమి రెండున్నర ఎకరాలు, మెట్ట భూమి 5 ఎకరాలు లోపల ఉన్న వ్యక్తులు మాత్రమే అర్హులని ప్రభుత్వం నియ నిబంధనలు విధించింది. వీటితోపాటు నాలుగు, ఐదు నిబంధనలు కూడా విధించింది. ఇవేమీ ఎంక్వయిరీ చేయకుండానే పంచాయతీ కార్యదర్శి అనర్హుల పేర్లను అర్హుల జాబితాలో చేర్చడం పాటుగా, ఇస్టాను ను రీతిలో ఇంటి ఫోటోలు అప్లోడ్ చేయడం వలన నిరుపేద లబ్ధిదారులను అర్హత కోల్పోయేటట్టు చేసిందని పలువురు ఆరోపిస్తున్నారు.

ఉన్నతాధికారులు విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులు ఎంపిక చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజలు కోరుకుంటున్నారు.

**పాత కొత్త తరం నేతల మధ్య పైరవీ కుస్తీలు..?**

కాగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తమ అనుచరులకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లబ్ధి చేకూర్చేందుకు ఎక్కడికి అక్కడ పంచాయతీ కార్యదర్శులపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చి సక్సెస్ అయినట్లు తెలుస్తోంది. ఎంపీడీవోలు మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో అధికారులపై కీలక నేతలు సంక్షేమ పథకంలో కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రజా ఆకర్షణ పథకంగా నిలిచే అవకాశం ఉన్నది.ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక సజావుగా సక్రమంగా అమలు చేసి అర్హులైన పేదలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పలువురు జిల్లా ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

# కొనుగోలు చేసి.. ధాన్యం తరలించని రాజరాంపేట కోపరేటివ్..?

**15 రోజులు క్రితం కాటాలు వేశారు.. కానీ ధాన్యం తరలించని వైనం..!**

**బడా బాబులకు మాత్రం ఇలా కాటా అలా లోడింగ్..**

**ఆగ్రహం వ్యక్తం చేస్తూ లారీ అడ్డగింత..**

ఖమ్మం బ్యూరో మన ప్రజావాణి

ఎటువంటి కొర్రీ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి వెంటనే ధాన్యాన్ని తరలించాలని పదేపదే ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ కొందరు అధికారులు నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఖమ్మం జిల్లాలో ఎక్కడి దాన్యం అక్కడే గుట్టలుగా రాశు లు పడటంతో కల్లాలు లో ధాన్యం రైతులు పాలిట శాపంగా మారిందని తెలుస్తోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు కో-ఆపరేటివ్ సొసైటీల ఆధ్వర్యంలో కొనుగోళ్లు జోరుగా జరగాల్సి ఉండగా ఆశించిన మేర సేకరణ చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలోని రాజారాంపేట కో-ఆపరేటివ్ సొసైటీ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాటాలువేసిన 15 రోజులు వరకు ధాన్యంను మిల్లులకు తరలించకపోవడంతో తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పలుకుబడి పరపతి కలిగిన కొందరు బడా బాబులకు అలా కాటాలు వేసి ఇలా లోడింగ్న్ చేస్తూ ప్రభు భక్తి చాటుకుంటున్నట్లు



రైతులు కౌలుదారులు ఆరోపిస్తున్నారు. కమ్ముతున్న మబ్బులు రైతుల కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నట్లు రైతులు బహిరంగంగా అంటుండగా అకాల వర్షం వచ్చి మళ్లీ ధాన్యం అవకాశం ఉన్నదని రైతులు వాపోతున్నారు. అలా వర్షాలు వచ్చి చేతికొచ్చిన ధాన్యం దెబ్బతింటే పరిస్థితి ఏంటని రైతులు నిలదీస్తున్నారు. రాజారాంపేట కో-ఆపరేటివ్ అధికారులు సిబ్బంది నిర్వాకం వలన సంబంధిత రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత మార్కెటింగ్ వ్యవసాయ రెవెన్యూ అధికారులు స్పందించి త్వరితగతిన రైతుల ధాన్యమును కొనుగోలు చేసి తరలించాల్సిన అవసరం ఉన్నదని పలువురు రైతులు అంటున్నారు. ఆదివారం చెరువు మాదారం సబ్ స్టేషన్ పరిధిలో కొనుగోలు కేంద్రం నుండి ఓ ధాన్యం లారీ వెళ్లేందుకు ప్రయత్నించగా రైతులు అడ్డగించి నిరసన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై జిల్లా స్థాయి సమావేశం



**ముఖ్య అతిథిగా జిల్లా పిసిసి అబ్జర్వర్ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

ఖమ్మం బ్యూరో మన ప్రజావాణి

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా బ్లాక్, మండల,పట్టణ,అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పిసిసి అబ్జర్వర్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బత్తిన శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఖాళీగా ఉన్న అన్ని కార్పొరేషన్ సంస్థలకు అభ్యర్థులను ఖరారు చేయనున్నట్టు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెలిపారు. గ్రామ,మండల,పట్టణ,బ్లాక్ స్థాయి కమిటిలకు, సుమారు 5 గురు పేర్లతో ప్రతిపాదనలు పంపాలని, అట్టివారు పార్టీ కోరకు అహర్నిశలు కష్టపడి పనిచేసేవారిని సూచించాలని,అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణం లో మీ అందురూ భాగస్వాములై ఈ ప్రక్రియను పూర్తి గా త్వరితగతిన పూర్తి చేసి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ శ్రేణుల సత్తా చాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ





ఖమ్మం బ్యూరో మన ప్రజావాణి

ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పెహల్గాం లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన అమాయకులైన భారతీయుల ఆత్మశాంతికై సంఘీభావ ర్యాలీ ని గాంధీచౌక్ గుండా పివిఆర్ రోడ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించి అమాయకులైన భారతీయులకు ఆత్మశాంతికి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది . ఈకార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణారావు కల్వకుంట్ల గోపాలరావు గెల్లా కృష్ణవేణి మాడిశెట్టి మదన్మోహన్ పాలకవర్గం మాశెట్టి వరప్రసాద్ , రాయపూడి రవికుమార్ , రాయపూడి జయరాం వూటూరి లక్ష్మీ నరసింహారావు బూర్లె పుల్లారావు కొణతం లక్ష్మీనారాయణ కొంకిమళ్ళ మృత్యుంజయరావు పసుమర్తి సాంబశివరావు వీరవెల్లి రాజేష్ సముద్రాల రాజేశ్వరి కంది బండ వేణుగోపాల్ వంగవీటి నవీన్ ఓరుగంటి వెంకటేశ్ బాబు వేంశెట్టి మోహన్ రావు బిజ్జాల విశ్వనాథం తేలుకుంట్ల ఓంకార్ ఓలేటి రవికిరణ్ కుమార్ షరాబు అజయ్ , బూర్లె లక్ష్మీనారాయణ మేళ్లచెరువు కాంతారావు పోలా హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి నిరసిస్తూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ.



సూర్యాపేట జిల్లా కోదాడ, ఏప్రిల్ 27/ మన ప్రజావాణి.

**కులమతాలకతీతంగా 140 కోట్ల మంది భారతీయులు ఏకత్రాటిపై నిలబడి పాకిస్తాన్ ఉగ్రవాద కిరాతక చర్యలను ఖండించాలని పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు పిలుపునిచ్చారు. పహెల్దాం లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అనుబంధ సంఘాలైన వాసవి క్లబ్స్ అవోపా సభ్యులతో ఆదివారం సాయంత్రం పట్టణంలోని ప్రధాన రహదారిపై భారీ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ భారతదేశ పై కుట్రపూరిత దాడులు నిర్వహించినంతమాత్రాన భారత్ బెదిరేది లేదని, ఉగ్రవాద చర్యలను, కుట్రలను దిప్పిగొడతామన్నారు భారత్ పై నిర్వహించే కుట్రపూరిత దాడులతో తానే నష్టపోతుంది తప్ప దాయాది దేశం సాధించేదేమీ లేదన్నారు. భారతీయులందరూ కుల మతాలకు అతీతంగా భారత్ పై జరిగే కుట్రలను ఖండించాలన్నారు. భారతదేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం అనుసరించే ఏ విధానానికైనా పార్టీలతో సంబంధం లేకుండా తాము మద్దతిస్తామన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి పందిరి సత్యనారాయణ, సంఘ నాయకులు పైడిమరి సత్యబాబు, ఓరుగంటి ప్రభాకర్ ,గరినే శ్రీధర్, పైడిమర్రి వెంకటనారాయణ, చలా ప్రకాష్ రావు, ఇరుకుల్ల చెన్నకేశవరావు ఇమ్మడి రమేష్, యాద సుధాకర్, రాయపూడి వెంకటనారాయణ, ఓరుగంటి కిట్టు, యాద రమేష్, వంగవీటి శ్రీనివాసరావు, జనార్ధన్, బెలిదే భరత్, ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్ చంద్ర ,వాసవి క్లబ్ బాధ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.**

## శ్రీరామచంద్ర మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం.



సూర్యాపేట జిల్లా కోదాడ రూరల్ ఏప్రిల్ 27/మన ప్రజావాణి

శ్రీరామచంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ను ఆదివారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని హాస్పటల్ నిర్వాహకులు శెట్టి వెంకటేశ్వర్లు ,శెట్టి రవికుమార్ లు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ. శ్రీ రామచంద్ర పాలి క్లినిక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సేవలు అభినందనీయమని కొనియాడారు వారు కోదాడ పరిసర ప్రాంతాలలో అనేక ఉచితవైద్య శిబిరాల ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ముందు ముందు కూడా వారి సేవలు పేద ప్రజలకు అందించాలని కోరారు శాంతినగర్ లో నిర్వహించే ఉచిత సేవ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని మంచి అనుభవం ఉన్న వైద్యులు వద్ద చూయించుకోవాలని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం రోగులకు ఉచితంగా మందుల పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, డాక్టర్లు కోల యశ్వంత్ కుమార్, డాక్టర్ ఇండ్ల స్వప్న, డాక్టర్. కోల ప్రవీణ్ కుమార్, కోల కొండలు వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు బద్దం భద్రారెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి బద్దం పుల్లారెడ్డి చీకుల లక్ష్మారెడ్డి బద్దం వెంకటరెడ్డి, సురభి చిన్న, నీలం నాగభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని

దర్శించుకున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



గంభీరావుపేట//మన ప్రజావాణి

గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్

బిగితె దర్శించుకున్నారు. స్వామి వారికి పూజా కార్యక్రమం పూర్తయిన అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను కలెక్టర్, ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆలయ విశిష్టత, ప్రత్యేకత గురించి స్థానికులు వివరించారు. ఆలయ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామంలో ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మారుతి రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ అధికారులతో మాట్లాడిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్






ఖమ్మం బ్యూరో మన ప్రజావాణి

కేసీఆర్ సభ సక్సెస్ ను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు కార్యకర్తల ఫిర్యాదు మేరకు మాజీ మంత్రి పువ్వాడ ఉదయ్ కుమార్ ఆదివారం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని నాయకులతో మాట్లాడి జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో సంప్రదింపులు జరిపారు. ఖమ్మం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ దగ్గర ఖమ్మం నుండి కేసీఆర్ సభకి బయల్దేరిన బస్సులను చెకింగ్ పేరుతో ఆపివేత విషయంపై అక్కడే బైఠాయించి అధికారులతో మాట్లాడి వెంటనే బస్సులను అక్కడ నుండి సాగనంపారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ప్రజలు పెద్ద ఎత్తున కేసీఆర్ సభకి హాజరవుతారని సభ సక్సెస్ కావడం ఖా యం మని పువ్వాడ అన్నారు.

# కేసీఆర్ వెంటే తెలంగాణ.. ఎల్కతుర్తిలో ఎటుచూసినా జనమే





అన్ని వర్గాలు బీఆర్ఎస్ వైపే
భారీగా తరలివచ్చిన రైతులు
మహాసభలో అధికంగా మహిళలే
రజతోత్సవంలో యువత సందడి

వరంగల్, ఏప్రిల్ 27:

అన్నదాతలు, మహిళలు, యువత, విద్యార్థులు%ౌ% ఇలా వర్గాల ప్రజలు బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు తరలివచ్చారు. సైకిల్, ఎండ్లబండి, మోటరు సైకిల్, ఆటో, కారు, టాటాఎస్, వ్యాను, బస్సు%ౌ% వాహనం ఏదైనా, అన్నీ ఎల్కతుర్తికే చేరాయి. అనుకున్నట్టుగానే ఎవరికి వారుగా బయలుదేరి మహాసభలో కలుసుకున్నారు. ఇంటి పెద్దాయన, ఇల్లాలు, ఉద్యోగం చేసే కొడుకు, చదువుకునే బిడ్డ%ౌ% తెలంగాణ రాష్ట్రాన్ని దిక్సూచిగా నిలిపిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగం వినేందుకు అందరూ ఎల్కతుర్తికి చేరారు. ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు, తెలంగాణవాదులు, కేసీఆర్ అభిమానులు లక్షలాదిగా తరలి వచ్చిన జనంతో ఎల్కతుర్తి కిటకిటలాడింది.

%అన్నదాతల దారి

బీఆర్ఎస్ మహాసభకు ఊరూరా అన్నదాతలు తరలివచ్చారు. సభలో రైతులే ఎక్కువ మంది కనిపించారు. ప్రతి పల్లె నుంచి రైతులు ఉత్సాహంగా సభకు వచ్చారు. బీఆర్ఎస్ మొదటి నుంచి రైతుల పక్షాన నిలబడింది. కేసీఆర్ హయాంలోనే రాష్ట్రంలో సాగు బాగైంది. 16 నెలలుగా కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు ఆగమవుతున్నారు. బీఆర్ఎస్‌తోనే భరోసా ఉంటుందని అన్నదాతలు అధిక సంఖ్యలో వచ్చారు. కేసీఆర్ హయాంలో సాగునీరు, కరెంటు, పంటలకు ధర ఉన్నదని గుర్తుచేసుకున్నరు. కేసీఆర్ ప్రసంగంతో వ్యవసాయంపై ధీమా పెరిగిందని చెప్పుకున్నారు. 'కేసీఆర్ ఉన్నప్పుడు ఎవుసం బాగుండె. ఇప్పుడు నీళ్ల వస్తలేవు. పంటలు పండలే. బోనస్ లేదు, ధర లేదు. మళ్ల కేసీఆర్ వస్తనే రైతులు మంచిగుంటరు' అని కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సత్యనారాయణ చెప్పారు.

సగం మంది మహిళలే

సభకు వచ్చిన వారిలో సగం మంది మహిళలే ఉన్నారు. మహిళా సంక్షేమం, కుటుంబ అవసరాలను తీర్చిన పార్టీగా మహిళల్లో బీఆర్ఎస్‌కు ఉన్న ఆదరణ ఎల్కతుర్తి సభతో తెలిసిపోయింది.'బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిన పథకాలతో అన్ని కుటుంబాలు బాగున్నయి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బిడ్డ పెండ్లి చేసి ఏడాది అయినా కల్యాణలక్ష్మి వస్తలేదు. కాన్పు సుత అయ్యింది. దవాఖానలో అప్పుడు మా పెద్ద బిడ్డకు కేసీఆర్ కిట్ ఇచ్చిండ్రు. సర్కారు దవాఖానలో కాన్పుకు పోదామంటే మా వాళ్లు అప్పటి లెక్కలేదు వద్దన్నరు. కేసీఆర్ ఉన్నప్పుడు అన్ని మంచిగుండె. ఇప్పుడు తెర్లయింది' అని వరంగల్‌లోని పోచమ్మమైదాన్‌కు చెందిన నీలగిరి రాజమణి చెప్పారు.

సండే యూత్ జోష్

సభలో సగం కంటే ఎక్కువగా యువత ఉన్నారు. కేసీఆర్ ప్రసంగం వినేందుకు హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి యువత, విద్యార్థులు ఉత్సాహంగా సభకు వచ్చారు. రాజకీయాలకు దూరంగా ఉంటారనే అభిప్రాయాన్ని చెరిపివేస్తూ సభకు వచ్చిన మహిళల్లో ఎక్కువ మంది యువతులు ఉన్నారు. ఆదివారం కావడంతో ఉద్యోగాలు చేసే వారు, యువత ఎక్కువ మంది ఓ ట్రిప్‌లాగా ఎల్కతుర్తి సభకు వచ్చిన పరిస్థితి కనిపించింది. 'బీఆర్ఎస్ అంటే ఎమోషన్. మేం క్యాంపస్‌లో ఉన్నప్పుడు ఉద్యమ సభలు మిస్ కాలేదు. ఆ తర్వాత రాష్ట్రం వచ్చి మంచిగా అభివృద్ధి చెందింది. బీఆర్ఎస్ మీటింగ్ మళ్లీ కొత్త ఆశలు తెచ్చింది. అప్పటి బ్యాచ్ వాళ్లం ఫోన్లలో అనుకుని మొత్తం మీటింగ్‌కు వచ్చినం. బీఆర్ఎస్ సభ అప్పటి ఉద్యమ రోజులను గుర్తుకు తెచ్చింది' అని హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కోల శ్రీనివాస్ పాత రోజులను గుర్తుకు తెచ్చారు.

ఆటోవాలా చలో..

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో తీవ్రంగా నష్టపోయిన వర్గాలు భరోసా కోసం బీఆర్ఎస్ సభకు తరలివచ్చాయి. ఆటో యజమానులు, డ్రైవర్లు స్వచ్ఛందంగా ఆటోల్లో ప్రజలను తీసుకుని బీఆర్ఎస్ సభకు వచ్చారు. అసంఘటితంగా ఉన్న ఆటోవాలాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం తమ గురించి ఆలోచించకుండా వ్యవహరిస్తున్నదని ఆటోవాళ్లు వాపోయారు. 'ఉచిత బస్సు పథకాన్ని తప్పుబట్టడంలేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న రోజుల్లో మా జీవితాలు బాగుండె. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక మాకు అన్యాయం మొదలైంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. బీఆర్ఎస్ మాకు ఎప్పుడూ అండగా ఉన్నది. ఉద్యమం రోజుల నుంచి మాతో కలిసి నడిచింది' అని హైదరాబాద్‌కు చెందిన లావుడ్యా రాజునాయక్ పేర్కొన్నారు.

